
అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 19 జనవరి 2025 పేజీలు : 04


# స్వచ్ఛ అనంతపురం జిల్లాగా తీర్చిదిద్దుదాం..!

**-అనంతపురం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డాక్టర్ వి.వినోద్‌కుమార్**
**-ఉరవకొండలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమం ప్రారంభించిన కలెక్టర్**
**-ఉద్యోగులు, పంచాయతీ కార్మికులతో భారీ అవగాహన ర్యాలీ నిర్వహణ**
**-ప్రధాన కూడలిలో మానవహారం, స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించిన కలెక్టర్**



కవితా సర్కిల్‌లో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్


పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో సెల్ఫీ తీసుకొంటున్న కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్


రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్


సీవీవీ నగర్‌వద్ద జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

**ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త**

జిల్లాను స్వచ్ఛ అనంతపురం జిల్లాగా మార్చుదామని ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా 3వ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంగా ప్రకటించిన సందర్భంగా శనివారం ఆయన నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. తొలుత స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మొక్క నాటి నీరు పోసిన అనంతరం మండల పరిషత్, తహశీల్దార్ కార్యాలయాల ఆవరణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలకు పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం మేజర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో కాసేపు ముచ్చటించిన కలెక్టర్ జీతాలు, వేతనాలు సక్రమంగా అందుతున్నాయా ఏవైనా సమస్యలున్నాయా, రోజు వారి విధుల గురించి అడిగి తెలుసుకొని పలు సూచనలుచేసి వారితో తన మొబైల్‌లో సెల్ఫీ తీసుకున్నారు. అనంతరం భారీ ర్యాలీగా కవితా సర్కిల్ చేరుకొని అక్కడ ఉద్యోగులు, కార్మికులు, ప్రజలతో మానవహారం నిర్మించి స్వచ్ఛ ఆంధ్ర ప్రతీజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పిలుపుతో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై జిల్లాలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డులో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రతి నెలా ఒక తీమ్, కాన్సెప్ట్ ఇవ్వడం జరుగుతోందని ఈనెల క్లీన్ స్టార్ట్ అనే కాన్సెప్ట్ తీసుకోవడం జరిగిందన్నారు. రోటీన్ కార్యక్రమం కాకుండా అందరినీ భాగస్వామ్యం చేసి ఇది ప్రతిఒక్కరి బాధ్యతన్న అలోచన, ఆచరణ వచ్చేలా ముందుకెళ్లమని చెప్పడం జరిగిందన్నారు. ఏప్రిల్ నాటికి ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణను పొడి, తడి చెత్త సాలీడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్లను పునః ప్రారంభించబోతున్నామన్నారు. జిల్లాలో ఉద్యాన పంటలసాగు, ప్యాకింగ్ సమయంలో ప్లాస్టిక్ కవర్లను డంప్ చేయడం జరుగుతోందని వాటిని శుభ్రం చేయాలన్నారు. పనిచేసే చోట హౌస్‌హోల్డ్ టాయిలెట్, కమ్యూనిటీ టాయిలెట్ ఉండేలా చూస్తున్నామన్నారు.

**పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కలెక్టర్:**

పట్టణంలోని సీవీవీ నగర్‌వద్ద జరుగుతున్న పారిశుద్ధ్య పనులను కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. డంపింగ్ యార్డును పరిశీలించిన సందర్భంగా నాడప్ కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేయడానికి ఉపాధిహామీ పథకం నిధులతో ప్రణాళికలు తయారు చేయాలని, కరెంటు, నీటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. చెత్త ద్వారా ఎరువులను తయారుచేసి దాన్ని మరలా వినియోగించుకొని పకృతిని కాపాడే విధంగా ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్‌బి శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ ఆర్.రామచంద్రరెడ్డి, డ్వామా పీడీ సలీమ్‌బాషా, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్, బీసీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి, ఐసీడీఎస్ సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి, ఉపాధి హామీ ఏపీఓ బి.విమల, వెలుగు ఏపీఎం శివయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఐజయ్య, మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ఎవరికీ అందనంత ఎత్తైన శిఖరం..

**- ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- అర్బన్ నియోజకవర్గంలో పెద్ద పెత్తున వర్ధంతి కార్యక్రమం**
**- ఆర్ట్స్ కళాశాల, జడ్పీ, అర్బన్ జిల్లా కార్యాలయాల వద్ద జనసంద్రం - దగ్గుపాటి ఆధ్వర్యంలో నగరంలో పెద్ద ఎత్తునర సేవా కార్యక్రమాలు**
**- నేటి సంక్షేమ పథకాలను సూర్తి ఎన్టీఆర్.. ఎమ్మెల్యే దగ్గుపాటి - ఎన్టీఆర్ స్ఫూర్తితో ముందుకు సాగుతాం.. జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్**


ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం


వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలు



**అనంతపురం అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త**

ఎన్టీఆర్ అనే పేరే ఒక సంచలనమని, ఆ పేరు తెలుగు ప్రజల గుండెల్లో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నగరంలో శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించారు. ముందుగా అర్బన్ టిడిపి కార్యాలయంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆ తర్వాత ఆర్ట్స్ కళాశాల వద్ద ఉన్న ఎన్టీఆర్ వవిగ్రహం, జడ్పి కార్యాలయం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహాల వద్ద పెద్ద ఎత్తున వర్ధంతిని నిర్వహజించారు. జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, జిల్లాప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరిలతో కలిసి ఎమ్మెల్యే దగ్గుపాటి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి వందలాది టిడిపి శ్రేణులు తరలిరావడంతో అక్కడ రోడ్లన్నీ జనసంద్రంగా మారాయి. ఎక్కడ విన్నా జోహార్ ఎన్టీఆర్ నినాదాలే వినిపించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు వాడి ఆత్మగౌరవం కోసం 42 ఏళ్ల క్రితం ఎన్టీఆర్ పార్టీ స్థాపించి 9 నెలల్లోపే ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఎన్టీఆర్‌ను మించిన నాయకుడు కాని నటుడు మరొకరు లేరని, ఇక భవిష్యత్తులో కూడా రాలేరన్నారు. బడుగు, బలహీన వర్గాలకు చట్ట సభలకు పంపి రాజకీయం చైతన్యం తీసుకొచ్చారన్నారు. 2 రూపాయలకే కిలో బియ్యం తీసుకొచ్చి, సంక్షేమ పథకాలకు నాంది పలికారన్నారు. ఎన్టీఆర్ మరణం తర్వాత కష్ట కాలంలో చంద్రబాబు ఆ బాధ్యతలు తన భుజ స్కందాల మీద వేసుకున్నారన్నారు. ఈ రోజు నుంచి టిడిపి వరకు పార్టీని ఎన్నో మెట్లు ఎక్కించారని వివరించారు. కోటి సభ్యత్వాలు దేశంలో ఒక్క తెలుగుదేశం పార్టీకి తప్ప ఏ రాజకీయ పార్టీకి లేవని, నారా లోకేష్ ఆధ్వర యంలో సభ్యత్వాల నమోదులో రికార్డు సృష్టించామన్నారు. కార్యకర్తల జీవితానికి భరోసా ఇచ్చేలా సభ్యత్వాల నమోదు ఉందన్నారు. ఇదంతా ఆ రోజు ఎన్టీఆర్ పార్టీ పెట్టడం వలన ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. మరోవైపు జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్ మాట్లాడుతూ.. ఎన్టీఆర్ స్పూర్తితో తామంతా ముందుకు సాగుతామన్నారు.

**ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు :**

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా అర్బన్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆదర్శనగర్‌లోని గుడిసెల్లో నివాసం ఉంటున్న పేదలకు ఎమ్మెల్యే దగ్గుపాటి దోమ తెరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. అక్కడ పెద్దల కష్ట సుఖాలు అడిగి తెలుసుకున్న తర్వాత సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రి వద్ద పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఎమ్మెల్యే దగ్గుపాటి స్వయంగా భోజనం వడ్డించారు. పార్టీ శ్రేణులు కూడా నగరంలోని 50 డివిజన్లతోపాటు నాలుగు పంచాయితీలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

## తెలుగుజాతి ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహనీయుడు స్వర్గీయ ఎన్టీఆర్

ఘనంగా స్వర్గీయ ఎన్టీఆర్ 29 వ వర్ధంతి వేడుకలు


స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి నాయకులు కార్యకర్తలు


అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, జనవరి 18 ప్రభాతవార్త**

తెలుగు జాతి ఔన్నత్యాన్ని దశ దిశల వ్యాప్తి చేసిన గొప్ప మహనీయుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు అని పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి కొనియాడారు కొత్తచెరువు మండల కేంద్రంలో శనివారం ఉదయం తెదేపా నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాలంకరణ చేశారు ఈ వర్ధంతి వేడుకలకు ముఖ్య అతిథిగా పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విచ్చేశారు స్వర్గీయ ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకల్లో భాగంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , నటసార్వ భౌమ నందమూరి తారక రామారావు బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం అనేక సంక్షేమ పథకాలు, అమలు చేసిన గొప్ప మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని పేదల, పక్కా గృహాలు పథకాలను మొట్టమొదట ప్రారంభించిన ఘనత ఎన్టీఆర్ కి దక్కుతుందన్నారు తెలుగుదేశం పార్టీ నీ స్థాపించి అది తక్కువ 9 నెలల లోపే అధికారాన్ని చేపట్టి పేద ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు ఎన్టీఆర్ అన్నారు ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో పలు సంస్కరణలు , ప్రజల హృదయాల్లో నిలిచిపోయే సంక్షేమ అభివృద్ధి పథకాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు స్వర్గీయ ఎన్టీ రామారావు ఆశయ సాధన కోసం కృషి చేస్తూ అప్పుడు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేటికీ కొనసాగిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నా రన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన అనతి కాలంలోనే ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు ప్రభుత్వాసుపత్రి నందు రోగులకు బ్రెడ్లు పాలు పంపిణీ చేశారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వ ద్దఅన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో.మండల కన్వీనర్లు శ్రీనివాసులు , రామకృష్ణ, సాలెక్కగారి శ్రీనివాసులు, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీనారాయణ ,మాజీ సర్పంచ్ శివ ప్రసాద్ ,కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ బండ్లపల్లి రాజు , మాణిక్యం బాబా, రమేష్ శ్రీనాథ్ రఘుపతి లోచర్ల పెద్దన్న మాధవి, రాధమ్మ , సురేష్ ,కిష్టప్ప ,టీడీపీ సర్పంచ్ లు ,ఎంపీటీసీ లు, బిజెపి జనసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రమైన జిల్లాగా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలపాలి

**జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



ప్రతిజ్ఞ చేయిస్తున్న జిల్లా కలెక్టర్

**శ్రీ సత్యసాయి జిల్లా, జనవరి,18, ప్రభాతవార్త**

ప్రతినిధి రాష్ట్రంలోనే శ్రీ సత్య సాయి జిల్లాను పరిశుభ్రమైన జిల్లాగా మొదటి స్థానంలో నిలపాలనే లక్ష్యంతో అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ పిఎస్ చేత పిలుపునిచ్చారు. శనివారం పుట్టపర్తి మండలంలోని జగరాజు పల్లి గ్రామ పంచాయతీ ఆవరణం లో ఏర్పాటు చేసిన ఖిస్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ఖి కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలలో ప్రారంభించారు. అక్కడ జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతీ నెలా మూడో శనివారం ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని ప్రభుత్వ కార్యాలయాలు, నివాసిత ప్రాంతాలు, గ్రామ పంచాయితీలు, మున్సిపాలిటీలు, పాఠశాలలు,ఆసుపత్రులు, బస్టాండ్ లు, రైల్వేస్టేషన్లు, బజార్లు తదితర ప్రదేశాల్లో అధికారులు శుభ్రపరచాలని, స్వర్ణ జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ కార్యాలయం సిబ్బందికి అందజేయాలని కలెక్టర్ సూచించారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛ పరిసరాలను అందించే లక్ష్యంతో పని చేయాలన్నారు. ప్లాస్టిక్ ఉపయోగంపై ప్రతీ ఒక్కరికి అవగాహనా ఉండాలని, ప్లాస్టిక్ రహిత జిల్లాను నిర్మించే దిశగా అడుగులు వేయాలని కలెక్టర్ తెలిపారు. ఒక్కో నెల ఒక్కో థీమ్‌తో స్వర్ణ ఆంధ్రస్వచ్ఛ ఆంధ్ర ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వీధుల్లో చెత్తను వేయవద్దని కోరారు. మురుగు కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, బ్లీచింగ్ చల్లాలని సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ గావించారు, జగరాజుపల్లి నందు, బీసీ కాలనీ, ఎస్టి కాలనీ, ఎస్సీ కాలనీ నందు పారిశుధ్యం, కాలువలు, తాగునీటి పైపు లైన్లు తదితర అంశాలను జిల్లా కలెక్టర్ నిశితంగా పరిశీలించారు. అనంతరం మానవహారం లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ సమంత, డ్వామా పిడి విజయేంద్రప్రసాద్, మండల స్పెషల్ ఆఫీసర్ మరియు పశుసంవర్ధక శాఖ జెడి శుభ దాస్ , ఎంపీడీవో వెంకట కృష్ణారెడ్డి, తహశీల్దార్ అనుపమ, సర్పంచ్ లక్ష్మీ నరసింహ, ఉప సర్పంచ్ జనార్ధన్ పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీతో ఎంతో మంది నాయకులుగా ఎదిగారు


సభను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే


సభకు హాజరైన ప్రజలు కార్యకర్తలు

**శెట్టూరు,జనవరి,18, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీని నందమూరి తారక రామారావు గారు స్థాపించి సామాన్యులకు కూడా రాజకీయాల వైపు నడిపి వారిని నాయకులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని, ఆయన అందించిన రాజకీయ వారసత్వాలతో నేడు ఎంతో మంది తెలుగుదేశం పార్టీ నుంచి ఓనమాలు దిద్ది నేడు ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, నాయకులుగా ఎదిగారని ఎమ్మెల్యే అమిలినేని గుర్తు చేశారు... శెట్టూరు మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు ముఖ్యఅతిథిగా పాల్గొనగ ఆయనకు శెట్టూరు మండల నాయకులు ఘన స్వాగతం పలికారు.. అక్కడే డాక్టర్ బీఆర్ అంబెడ్కర్, ఆర్డీటీ వ్యవస్థాపకులు ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ గారి విగ్రహాలకు పూలమాల వేశారు.. వర్ధంతి వేడుకల్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. . అనంతరం కాలనీ వాసులకు ఎమ్మెల్యే తన స్వంత నిధులతో దోమ తెరలు పంపిణీ చేశారు...

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎంతో మంది సామాన్యులు అసమాన్య నాయకులుగా ఎదిగారని, నాటి నుంచి నేటి వరకు తెలుగుదేశం పార్టీలో ఉన్న ఎంతో మంది క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్నారని తెలిపారు.. ప్రజలకు మంచి చేయాలనే లక్ష్యంతో నాడు ఎన్టీఆర్ తీసుకున్న అనేక నిర్ణయాలు, నేడు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మంత్రి నారా లోకేష్ గారు పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారన్నారు.. గత ఐదేళ్లలో కాలనీ వాసులు బయటకు కూడా రానీయకుండా వైసీపీ నాయకులు భయభ్రాంతులకు గురిచేశారు..ఎన్నికల సమయంలో మేము అధికారంలోకి వస్తాం అండగా ఉంటామని భరోసా ఇచ్చాం.. నేడు అది అమలు చేస్తున్నామని, కాలనీలో సీసీ రోడ్లు, బసంపల్లి గ్రామంలో వాటర్ ప్లాంట్, మండల కేంద్రం నుంచి అన్ని గ్రామాలకు తారు రోడ్లు వేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.. మన ప్రాంతంలో నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వాటిని నివారించేందుకు చర్యలు తీసుకుంటామని, అలాగే రోడ్లు సరిగా లేకపోవడం వలన కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు జాగ్రత్త పాటించాలని సూచించారు.. అనంతరం పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలోనే ఉన్న నాయకులకు ఎమ్మెల్యే ఘనంగా సన్మానిచ్చారు..

కార్యక్రమంలో. తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్.గ్నిం. తిప్పేస్వామి. జిల్లా కార్యదర్శి రామరాజు. సర్పంచులు.ఊరలకుమార్. తీన్మార్ తిమ్మరాజు. చెన్నకేశవులు. అఖిలభారత యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు కుబేర్ యాదవ్. శ్రీమతి ప్రభావతమ్మ. సెట్టూరు మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్. నగేష్ యాదవ్. బిజెపి మండల కన్వీనర్ నాగరాజ్ యాదవ్. మాజీ ఎంపీపీ చితప్ప. అయ్యగార్లపల్లి ప్రభాకర్ చౌదరి. పార్టీ సీనియర్ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తునపాల్గొన్నారు.

## నేడు దివంగత సిపిఐ (ఎం.ఎల్) నేత కామ్రేడ్ సి పెద్దన్న స్తూపం ఆవిష్కరణ



**అనంతపురం, జనవరి 19, (ప్రభాతవార్త బ్యూరో)**

నిరంతర ప్రజా ఆందోళనాకారుడు. విప్లవ కార్మికోద్యమ నాయకుడు. సిపిఐ(ఎంఎల్) రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ సి. పెద్దన్న స్థూపావిష్కరణ, వర్ధంతి సభ పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు.

అనంతపురం నగరంలోని రజక నగర్ లో ఉదయం 11 గంటలకు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రజల కోసం నిరంతరం పరితపిస్తూ, చివరిదాకా ప్రజా ఆందోళనా కార్యక్రమాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ సి. పెద్దన్న మరణించి 2025, జనవరి 14 తేదీకి సంవత్సరం పూర్తవుతుంది. అనంతపురం జిల్లాలో శ్రామిక ప్రజలకు తమకు కష్టాలు ఎదురయినప్పుడల్లా గుర్తుకొచ్చే పేరు కామ్రేడ్ పెద్దన్నది. వివిధ కాలనీల పేదలు, ఆటో కార్మికులు, హమాలీలు, వివిధ గ్రామాల రైతుకూలీలు, రైతులు ఆయనను గుర్తు చేసుకుంటూనే వున్నారు. ఆయన భౌతికంగా లేని లోటును అధిగమిస్తూ తాను బాధ్యత వహించి నడిపించిన ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, వృత్తి సంఘాలు తమ హక్కులు సాధించుకోడానికి నిరంతరం ఆందోళనా మార్గంలో నడుస్తున్నాయి. కామ్రేడ్ పెద్దన్న మొదటి వర్ధంతి లోపు ఆయనను స్థాపం చేసిన చోటే స్మారక స్థూప నిర్మాణం పూర్తిచేయాలనే పట్టుదలతో అనంతపురం టౌన్ లోని రజకనగర్‌లో స్థూప నిర్మాణం చేపట్టాం. ప్రజలందరి సహకారంతో, శ్రమతో నిర్మాణం సాగింది. స్థానిక రజక నగర్లో కామ్రేడ్ సి పెద్దన్న స్థూపం ఆవిష్కరణ, వర్ధంతి కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా సిపిఐ (ఎంఎల్) కేంద్ర నాయకులు కా.గుర్రం విజయకుమార్ , రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షులు కామ్రేడ్. పి. చంద్రశేఖర్ ,కామ్రేడ్. సింహాద్రి. రైతుకూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఝాన్సీ, ఇతర నాయకులు కామ్రేడ్.గణేష్ , కామ్రేడ్ జె. కిశోర్, బాబు, కామ్రేడ్ జి. సునీత , కామ్రేడ్. ఎం.లక్ష్మి , తదితరులు పాల్గొంటారు..

**స్వచ్ఛత అన్నది మన ఇల్లు, వీధి నుంచే ప్రారంభం కావాలి**
**ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం**
**నీరు ప్రాణాధారం..ప్రతి నీటి బొట్టును ఒడిసి పడుదాం..!**
**సంక్షేమ పథకాల సృష్టికర్త స్వర్గీయ ఎన్టీఆర్**



01ATP18_01ATP18.qxd 18-01-2025 PM 11:16 Page 1

# ఎల్ఐసి జాతీయ కరణ లక్ష్యాలను కొనసాగించాలి

జీఎస్టీ భారాన్ని తొలగించాలి

జనవరి 20 బిగ్ బిజినెస్ డే పిలుపును జయప్రదం చేద్దాం.

ఎల్ఐసి ఉద్యోగుల సంఘం పిలుపు.

**రాయదుర్గం, జనవరి 18 ప్రభాతవార్త:**

ఎల్ఐసి జాతీయకరణ లక్ష్యాలను కొనసాగించే చర్యలను కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని, ఎల్ఐసి ఉద్యోగుల సంఘం రాయదుర్గం బ్రాంచి అధ్యక్షులు శేషగిరి, కార్యదర్శి క్రిష్ట భూషణ్, శ్రామిక మహిళా కన్వీనర్ మహాలక్ష్మీ ఒక పత్రికా ప్రకటనలో డిమాండ్ చేశారు. జనవరి 19న ఎల్ఐసి జాతీయకరణ జరిగి 69 సంవత్సరాలు పూర్తవుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. 245 ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల మోసాల నుండి ప్రజలను కాపాడేందుకు వాటి స్థానంలో ఒక ప్రభుత్వ రంగ సంస్థగా ఎల్ఐసి ని ఏర్పాటు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ రంగ ఎల్ఐసి ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాల్సిన భాధ్యత కేంద్రంలోని ప్రభుత్వం పై ఉందన్నారు. గత 69 సంవత్సరాలుగా ప్రజల సొమ్ము ప్రజా సంక్షేమానికి అనే నినాదంతో ఎల్ఐసి సంస్థ దేశ ఆర్థిక వ్యవస్థలో రూ.51లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టిందని, అనుక్షణం దేశ సర్వతోముఖాభివృద్ధి కోసం ఆహరహం పనిచేస్తోందన్నారు. ఆరోగ్యం, భీమా ప్రతి భారతీయుడికి కనీస అవసరాలపి హెల్త్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ భారాన్ని పూర్తిగా తొలగించాలన్నారు. ఎల్ఐసి సంస్థకు వెన్నెముకలుగా ఉన్న 14 అక్షల మంది ఏజెంట్ల న్యాయమైన సమస్యలపై వారి సంఘాలతో చర్చించి పరిష్కరించాలన్నారు. దేశ వ్యాప్తంగా సిబ్బంది తగ్గిపోవడంతో పని భారం పెరిగిందని, తక్షణం క్లరికల్, సబ్ స్టాఫ్ రిక్రూట్మెంట్ చేపట్టాలని కోరారు.

**జనవరి 20 బిగ్ బిజినెస్ డే పిలుపును జయద్రం చేయండి..**

ఎల్ఐసి దేశవ్యాప్తంగా ప్రత్యేక వ్యాపార దినంగా జనవరి 20ని ప్రకటించిందని ఈ పిలుపును జయద్రం చేయాలని వారు కోరారు. అనేక ఆకర్షణీయమైన నూతన పాలసీలు అందుబాటులో ఉన్నాయని ప్రజలు ఎల్ఐసి పాలసీలు తీసుకోవాలని, తద్వారా తమ కుటుంబాలకు భీమా రక్షణ, దేశ ఆర్థిక వ్యవస్థకు స్వావలంబన కల్పించాలని వారు కోరారు. భీమా రక్షణకు రాబడికి సేవలకు చెల్లింపులకు నికరమైన ప్రభుత్వ హామి ఉండడం ఎల్ఐసి ప్రత్యేకతలని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.

# ఘనంగా యన్‌టీఆర్ వర్ధంతి

**రాయదుర్గం రూరల్, జనవరి18 ప్రభతవార్త:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామరవు వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించుకొన్నారు. మండలంలోని బొమ్మక్కపల్లి గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకుడు కాటా వేంకాటేశులు అద్వర్యంలో యన్‌టీఆర్ విగ్రహనికి పూలమాల వేసి ఘనంగా నివళులు అర్పించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పేదల కోసం పార్టీని స్థపించి బడుగు బలహీనవర్గల వారికి అండాగా నిలిచారన్నారు. పార్టీ స్థాపించినప్పటి నుండి అన్ని వర్గలవారికి న్యాయం జగిందన్నారు. అయన అడుగు జాడలో నడిచి పార్టీకి అండగా వుండలని కోరారు. అనంతరం స్వీట్లను పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ కూళయప్ప, టీడీప నాయకులు లక్ష్మణమూర్తి,గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 31 కార్పొరేషన్ యూనిట్లు మాంజురు

**రాయదుర్గం రూరల్, జనవరి18 (ప్రభతవార్త)**



ఎంపీడీఓ కొండన్న

మండలనికి 31 బీసి కార్పొరేషన్ యూనిట్లును ప్రభుత్వం మంజురు చేసిన్నాట్లు ఎంపీడీఓ కొండన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ మండలంలో వెనకబదిన తరగతుల వారికి జివనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం31 బీసి కార్పొరేషన్ యూనిట్లు మంజురు చేసిందన్నారు. అందులో భాగంగా బీసి-ఎకు 13 యూనిట్లు బీసి-బికు9 బీసి-డికు5 ఇబీసి క్యాటగిరికి 4 చూనిట్లు మంజురు చేసిన్నట్లు అయన తెలిపారు.ఎపిజిపి బ్యాంకు పరిదిలో 8 యూనిట్లు, ఎపిజిపి రాయదుర్గం పరిదిలో 10 యూనిట్లు, కెనార బ్యాంకుపరిదిలో 9 యూనిట్లు, యస్‌బిఐ బ్యాంకు పరిదిలో 4 యూనాట్లు మంజురు అయినట్లు అయన తెలిపారు. అర్హతవున్నవారు అన్‌లైన్‌లో ధరకాస్తు చేసుకొవలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకులు మృతి

దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఉమామహేశ్వర నాయుడు

**శెట్టూరు. జనవరి 18( ప్రభాతవార్త**



నివాళులు అర్పిస్తున్న ఉమామహేశ్వర నాయుడు

గత రాత్రి మున్సిపాలిటీ పరిధిలోని గుబనపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో శెట్టూరు మండలం, లక్ష్మంపల్లి గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు తాహిర్,ఫరూక్ లు మృతిచెందగా విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 18012025 న అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం,శెట్టూరు మండలం, లక్ష్మంపల్లి గ్రామంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలియజేసి వారి దహన సంస్కారాలకు ...5000 రూపాయలు చొప్పున మొత్తం ...10000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టూరు మండల జడ్పిటిసి మంజునాథ్, లీ.శీ. రాయుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్లు దొడగట్ట నారాయణ, రామకృష్ణ, పూజారి పాలయ్య, నియోజకవర్గ గ్రీవెన్స్ అధ్యక్షుడు వేముల గిరిబాబు, అదిశేషు, శ్రీనివాసులు, మంజునాథ్, తంజిల్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ కొనాపురంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం



స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం దృశ్యం

**బ్రహ్మసముద్రం జనవరి 18 ప్రభాతవార్త**

బ్రహ్మసముద్రం మండలం ఎస్ కోనాపురం గ్రామంలో స్థానిక సర్పంచ్ మల్లెల వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారి ఆదేశాల మేరకు టీడీపీ బ్రహ్మసముద్రం మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు , ఏపీడి రమేష్ నాయక్ మండల అభివృద్ధి అధికారి నందకిషోర్ గారు, సర్పంచ్ వనిత మల్లికార్జున గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. తదనంతరం టీడీపీ మండల కన్వీనర్ మాట్లాడారు.మన పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి ఒక్కరూ ప్రతి రోజు కొద్ది సమయం కేటాయించాలని కోరారు. స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉండాలన్నారు. స్వచ్ఛత పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ప్రజలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతర దాడులతో అక్రమ మద్యానికి చెక్

ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడమే ధ్యేయం

ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ జిల్లా సూపరింటెండెంట్ గోవిందనాయక్





ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ జిల్లా సూపరింటెండెంట్ గోవింద నాయక్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ నరసింహులు

**పుట్టపర్తి, డిసెంబర్ 18 (ప్రభాత వార్త**

జిల్లావ్యాప్తంగా నిరంతరం విస్తృతంగా దాడులు నిర్వహిస్తూ అక్రమ మద్యం రవాణాను నియంత్రిస్తున్నామని ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ జిల్లా సూపరింటెండెంట్ గోవింద నాయక్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ నరసింహులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లాలో అక్రమ ముద్యం నియంత్రణలో రాజీ పడబోమన్నారు. ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడమే ధ్యేయంగా తమ సిబ్బందితో కలిసి జిల్లా వ్యాప్తంగా విస్తృత దాడులు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో లాటరీ పద్ధతిలో 87 మద్యం షాపులకు లైసెన్సులు మంజూరు చేశామన్నారు . మద్యం షాపులన్నీ గత సంవత్సరం అక్టోబర్ 16 నుంచి అమల్లోకి వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఏ జిల్లాకు లేనంత విశాలమైన సరిహద్దులు కలిగినది శ్రీసత్యసాయి జిల్లా అని, మద్యం ధరల్లో వ్యత్యాసం ఉన్నందున కర్ణాటక నుండి ఇక్కడికి అక్రమ మార్గాల్లో కర్ణాటక మద్యం రవాణా అవుతోందన్నారు. జిల్లాలోని 8 ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో ఎక్కడా రాజీ పడకుండా దాడులు నిర్వహించి, అక్టోబర్, డిసెంబర్ నెలల్లో దాడులు నిర్వహించమన్నారు. కర్ణాటక మద్యం రవాణాపై 306 కేసులు నమోదు చేసి, 310 మందిని అరెస్టు చేశామన్నారు. 1740 లీటర్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకుని, నాటు సారా స్థావరాలపై దాడులు నిర్వహించి 54 కేసులు నమోదు చేశామన్నారు. 95 లీటర్ల నాటు సారా, 10670 లీటర్ల బెల్లపు ఊటను స్వాధీనం చేసుకున్నామన్నారు. అదే విధంగా 142 బెల్టు షాపులపై దాడులు చేసి 146 మందిని అరెస్టు చేశామన్నారు. 378 లీటర్ల మద్యాన్ని, 18 లీటర్ల బీరు కేఫ్ లను స్వాధీనం చేసుకున్నామ్మన్నారు. కర్ణాటక మద్యం, కల్తీకల్లు ప్రభావం ఎక్కువగా ఉన్న హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 80 కర్ణాటక మద్యం అక్రమ రవాణా కేసులు నమోదు చేసి 83 మందిని అదుపులోకి తీసుకున్నామన్నారు. 576 లీటర్ల కర్ణాటక మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. 11 బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి 15 మందిని అరెస్టు చేశామన్నారు. 65 లీటర్ల మద్యాన్ని, 19 లీటర్ల బీర్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. కల్తీకల్లు పై ప్రత్యేక శ్రద్ధ వహించి 17 కల్లు షాపులపై కేసు నమోదు చేసి మూసివేయించామన్నారు. ఎక్సైజ్ శాఖ నిరంతర దాడులు, పర్యవేక్షణ వల్ల గత మూడు నెలల్లో 25 నుంచి 30 శాతం అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయన్నారు. ఇటీవల హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో నకిలీ మద్యంపై సమాచారం రావడంతో వెంటనే స్పందించి 10 కేసులు నమోదు చేసి, 12 మంది ముద్దాయిలను అరెస్టు చేశామన్నారు. 31 లీటర్ల నకిలీ మద్యాన్ని స్వాధీనం చేసుకొని మరి కొంతమంది అనుమానితులను అన్ని కోణాల్లో విచారిస్తున్నామన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ఎక్సైజ్ శాఖ జిల్లా అధికారుల నుండి కానిస్టేబుల్ వరకు ప్రజల ఆరోగ్యాన్ని, ప్రభుత్వ ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని అంకితభావంతో విధులు నిర్వహించేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కడా, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పూర్తిస్థాయిలో అక్రమ మద్యాన్ని కట్టడి చేసేందుకు కృషి చేస్తున్నామని వారు తెలిపారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు

**హిందూపురం జనవరి 18 ప్రభాతవార్త**

తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటిన మహానేత ఎన్టీ రామారావు వర్ధంతి వేడుకలు హిందూపురంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం



అన్నదానం చేస్తున్న నాయకులు

ఘనంగా జరిగాయి. స్థానిక ఎస్బిఐ సర్కిల్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి అద్భుత రీతిలో పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా మిట్టమీద పల్లి గేట్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పార్టీ జిల్లా అధ్యక్షులు అంజనప్ప, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ బేవినహళ్లి ఆనంద్, మండల కన్వీనర్ అశ్వర్థరెడ్డి, అరుణాచల్ రెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆ పార్టీ పట్టణ అధ్యక్షులు డిఇ రమేష్, అమర్నాథ్, భాస్కర్ తదితర నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, ఎన్టీఆర్ అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎన్టీఆర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు.

# ప్రజా నాయకుడికి నిర్వచనం ఎన్టీఆర్

**కళ్యాణదుర్గం రూరల్ జనవరి 18 ప్రభాతవార్త**

శాసనసభ్యులు ఆమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు మున్సిపాలిటీ పరిధిలోని దొడగట్ట గ్రామంలో విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజా నాయకుడు కి నిర్వచనం నందమూరి తారక రామారావు కొనియాడారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి ఘన కీర్తిని చాటిన మహనీయుడు అని ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామదాసు తిమ్మారెడ్డి, చంద్ర,డీలర్ చిత్తప్ప, వెంకటేశులు,కండే హరి,మధు, మాజీ సర్పంచ్ వెంకటేశులు కౌన్సిలర్లు అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టిడిపి నాయకులు

# రక్తదానంలో చరిత్ర సృష్టించిన కాలవ

## ఏడేళ్లలో 2,770మందిచే రక్తదానం వేలాది మందికి ప్రాణదానం





రక్తదానం చేసిన వారికి మొమెంటోలు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాలవ, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న తెదేపా నాయకులు.

**రాయదుర్గం, జనవరి 18 ప్రభాతవార్త:**

రక్తదానంలో కాలవన్న చరిత్ర సృష్టించారు. గడిచిన పదేళ్లలో రాయదుర్గంలో ఏడు సార్లు రక్తదాన శిబిరాలు నిర్వహింప చేసి 2,770మంది దాతల నుండి రక్తాన్ని సేకరించి ఎన్టీఆర్ ట్రస్ట్‌కు ఇవ్వటంతో పాటు ప్రాణాపాయంలో ఉన్న వేలాది మందిని ఆదుకున్నారు. ఆయన ఆలోచనతో పలువురు జతకట్టారు. మీ వెంట నడిచేందుకు మేమున్నామంటూ ముందుకొచ్చారు. టిడిపి అబిమానులు, నేతలు, శ్రేయోభిలాషులు, సహాయ సహకారాలతో రాయదుర్గంలలో ఏడేళ్ళ పాటు ప్రత్యేక రక్తదాన శిబిరాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయి. 2016లో ప్రప్రథమంగా 320మందితో ప్రారంభమైన రక్తదాన ప్రక్రియ ఆ తరువాత విజయవంతమవుతున్నాయి. 2017లో 180మందితో, 2018లో 370మంది, 2019లో 400మంది, 2021లో 417 మంది, 2022లో 353మందితో చేయగా తాజాగా 2025లో 500మందితో రక్త సేకరణ లక్ష్యం పెట్టుకోగా 730మంది దాతలు రక్తదానం చేశారు. ఆయన పిలుపిస్తే చాలు అధికారంలో ఉన్నామా? ప్రతి పక్షంలో ఉన్నామా? అనే తేడా లేకుండా కాలవన్న శిబిరాలకు దాతలు తండోపతండాలుగా తరలి వస్తుండటం గమనార్హం. రక్తదానం ద్వారా అనేక మంది ప్రాణాలు రక్షించబడతాయనే విశ్వాసంతో గ్రామీణ ప్రాంతాల నుండి దాతలు పోటెత్తటం చర్చనీయాంశమైంది. సమాజం కోసం చేసిన ఈ సేవ పలువురి ప్రశంసలు అందుకుంది. రక్తదానంతో ఒకరి ప్రాణాన్ని నిలపడంతో పాటు దాతల్లో కొత్త రక్తం ఉత్పత్తయి రక్త ప్రసవరణ మెరుగవుతుందని భయపడి దూరంగా ఉన్న వారికి దాతలు ధైర్యనిచ్చి ప్రోత్సాహించారు. రక్తదాన శిబిరం విజయవంతం కావడం వెనుక ఇలాంటి వారి కృషి కనిపించింది. ఇందులో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందన పత్రాన్ని కాలవ శ్రీనివాసులు అందజేశారు. ఈ విధమైన కార్యక్రమాలు మరింత విస్తరించి ఎక్కువ మంది ప్రజలను చైతన్యవంతం చేస్తాయని ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో 79సారున్ల రక్తదానం చేసి రాష్ట్ర ప్రభుత్వంచే ప్రాణరక్షక్ అవార్డు అందుకున్న ఎంజి వీరేష్ అనే దాత అభిప్రాయపడ్డారు. ఆంధ్ర, కర్ణాటక, తెలంగాణ ప్రాంతాలోన్ల దాదాపు వందకు పైగా రక్తదాన బృందాలను అనుసంధానం చేస్తూ ప్రతి రోజు కనీసం ఐదారుగురికి రక్తం అందిస్తున్నారని వివరించారు. తన మామకు అత్యవసరమైతే రక్తం కోసం చాలా కాళ్ళు పట్టుకొని బ్రతిమలాడుకొంటే 15మంది దాతలు ముందుకు వచ్చి రక్తం ఇచ్చారన్నారు. ఆ రోజే రక్తనికున్న విలువేమిటో అర్థమైందన్నారు. 64ఏళ్ల వయసులో రక్తదానం వద్దని మిత్రులు, బంధువులు వారించినా ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదానం చేయటానికి రాయదుర్గం పట్టణానికి చెందిన ఎం.వెంకటేశులు ముందుకొచ్చారు. 64ఏళ్లలో తనకు లేని భయం మీ కేందుకని యువతకు ధైర్యమిస్తూ ప్రోత్సహిస్తున్నారు. తాను చేయడమే కాకుకుండా కుమారుడు శ్రీరాంతో పాటు మరో 11మందిని రక్తదాతలుగా మార్చేశారు. తాను ఇప్పటి వరకు 40సారున్ల వివిధ సందర్భాల్లో రక్తదానం చేశానని, రాయదుర్గం రూరల్ జుంజరంపల్లికి చెందిన వీరేష్ స్వామి తన అనుభవాన్ని వివరించారు. ఓసారి తన అత్తకొడుక్కు అత్యవసరమైతే రక్తన్నిచ్చి ఆదుకున్నట్లు తెలిపారు. అప్పటి నుండి ఎవరికి అవసరమైనా ఇస్తూ వస్తున్నానని, అప్పటి వరకు 50మందితో ఇప్పించానని చెప్పారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, అనంతపురం ఇలా ఎక్కడికైనా వెళ్లి ఆపద సమయంలలో దాతలకు ఇస్తుంటామన్నారు. రక్తదానం చేయడం తనకెంతో ఆంనందాన్ని ఇస్తోందని శివనంద్ అనే యువకుడు వివరించారు. ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడంలో ఉన్న తృప్తి మాటల్లో చెప్పలేమనని గమనించానన్నారు. ఇంటర్ మీడియట్‌లలో ప్రారంబించి ఇప్పటి వరకు 11సార్లు రక్తాన్ని దానం చేసినట్లు వెల్లడించారు. రక్తదానానికి మించిన దానం మరొక్కటి లేదఎని గుమ్మఘట్ట మండలంలోని గలగల గ్రామానికి చెందిన జి.మాంతేష్ స్పష్టం చేశారు. జేవివి సభ్యుడైన ఆయన నలుగురికి సాయపడ్డాననే సంతృప్తితోనే ఇప్పటి వరకు 14సారఉన్ల ఇవ్వడం జరిగిందన్నారు. ఎవరు ఎక్కడి నుండి ఫోన్ చేసినా వెళ్లి రక్తం ఇచ్చి వస్తామని తెలిపారు. అవసరమైన ఆపదలో ఉన్న వారికి మరో 25మందితో చాలా సందర్బాలోన్ల రక్తదానం చేయించానని తెలిపారు. జనల్లో ఇంకా సేవాతర్పరత మిగిలే ఉందని మరోసారి రుజువయ్యందని రాయదుర్గం వివేకానంద మఠం నిర్వాహకులు స్వామి అర్చనానంద ఆనందం వ్యక్తం పరించారు. ఆపదలో ఉన్నవారికి సాయపడాలనే ఆటోచతో ముందుకొచ్చిన వారికి ఆ భాగవంతుడి అనుగ్రహం తప్పక ఉంటుందన్నారు. తమ రక్తం వేరొకరికి ప్రాణం పోస్తుందంటే అంతకన్నా సంతోషం ఏముందని పట్టణఆనికి చెందిన ప్రభుతన్వ ఉపాధ్యాయులు నారాయణస్వామి హర్షం వ్యక్తపరించారు. భార్యజోతితో పాటు శిభిరంలో పాల్గొని ఇరువురు రక్తదానం చేశారు. ఇప్పటికే మూడు సార్లు రక్తదానం చేశామని మరొకరికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో రక్తదానం లో పాల్గొన్నామన్నారు. వీరితో పాటు ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా జరిగిన రక్తదాన శిబిరం లో పాల్గొన్న పలువురు రక్తదాన విశిష్టత గురించి తమ అనుభవాలను తెలియజేశారు. ఆపదలో ఉన్నవారికి ర్తదానం చేసి ప్రాణదాతలు కావడమే అత్యుత్తమైన దానంగా దాతలు అభిప్రాయపడ్డారు.

# కంబదూరులో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**కంబదూరు, జనవరి 18, ప్రభాతవార్త**



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా కంబదూరు మండల పరిషత్ కార్యాలయం పరిధిలో ఈ ఓ ఆర్ డి గూడన్న ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతగా భావించాలని తెలియజేశారు . అనంతరం పలు శాఖల అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి జాఫర్ ,సెక్రెటరీ అనురాధ, డిజిటల్ అసిస్టెంట్ విశ్వనాథ్, వెల్ఫేర్ అసిస్టెంట్స్ శివలింగప్ప మహిళా పోలీస్ సుభాషిని ఉపాధి సిబ్బంది ఇతరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**కంబదూరు , జనవరి 18, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని కంబదూరు మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంస్కరణలో చరిత్రలో మిగిలిపోతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి రామ్మోహన్ చౌదరి, మండల కన్వీనర్ శివన్న, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, తలారి ఎర్రిస్వామి, సురేంద్ర తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే అమిలినేని

**శెట్టూరు,జనవరి 18 ప్రభాతవార్త.**



చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే

మండల పరిధి లోని కరిడిపల్లి గ్రామంలో శ్రీ భక్త కనకదాస విగ్రహ ఏర్పాటు కోసం గ్రామ కురుబ సోదరుల విన్నపం మేరకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టు కున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు కనకదాస విగ్రహానికి అయ్యే ఖర్చు మొత్తం 80,000 రూపాయల చెక్కును కురుబ సంఘం నాయకులు, కురుబ సోదరులకు తన కార్యాలయంలో ఎమ్మెల్యే గారు అందజేశారు.. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ కురుబ సంఘం అధ్యక్షుడు కామక్కపల్లి నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు యాటకల్లు చంద్ర మోహన్, శెట్టూరు మండల అధ్యక్షులు చిన్నంపల్లి నాగరాజు, కరిడిపల్లి గ్రామ కురుబ కులస్తులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతకు పెద్దపీట



రోడ్లు శుభ్రం చేస్తున్న కమిషనర్, నాయకులు

**హిందూపురం టౌన్ జనవరి 18 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణ పరిధిలో పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తెలిపారు శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ప్రారంభించింది స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా హిందూపురం పట్టణంలో ఇందిరాగాంధీ కూడలి వద్ద మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, టిడిపి పట్టణ అధ్యక్షుడు రమేష్ టిడిపి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని రోడ్లు శుభ్రం చేశారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రతినెల మూడో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఇందులో మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది ప్రజా ప్రతినిధులు ఆయా వార్డులలో పర్యటించి పరిశుభ్రతకు పాటుపడాలని అదేవిధంగా పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప

**హిందూపురం టౌన్ జనవరి 18 ప్రభాతవార్త**

పంచాయతీలోని గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం అని గోలాపురం పంచాయతీ కార్యదర్శి కేంచరాయప్ప అన్నారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గోల్లపురం గ్రామంలోని సచివాలయం వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కెంచరాయప్ప, మాజీ జెడ్పిటిసి ఆదినారాయణలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే గ్రామాలలో పారిశుధ్యం పరిశుభ్రత తదితర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు ఈ సందర్భంగా గ్రామంలోని డ్రైనేజీలు రోడ్లు శుభ్రం చేశారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కేంచరాయప్ప తెలిపారు ఈ కార్యక్రమంలో అంజనప్ప, రంగయ్య, నారాయణస్వామి, నంజుండప్ప, గంగప్ప, భైరప్ప, సచివాలయ సిబ్బంది పంచాయతీ పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు

# స్వచ్ఛ ఆంధ్ర.. స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

**బెలుగుప్ప, జనవరి 18 ప్రభాతవార్త**

బెలుగుప్ప మండలపరిధిలో తగ్గపర్తి గ్రామంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛతా దివాస్ అనే కార్యక్రమం తగ్గపర్తి సర్పంచు డి.వెంకటనాయుడు, సచివాలయ సిబ్బంది ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇతరులకు కూడా అవగాహన కల్పించాలని వారు తెలిపారు. సచివాలయ సిబ్బంది నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు

03ATP18_03ATP18.qxd 18-01-2025 PM 10:53 Page 1



## స్వచ్ఛ దివస్‌లో అందరూ భాగస్వామ్యం కావాలి

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



చెత్త ఊడుస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త**

స్వచా ్ంధ్ర, స్వచ్ఛ దివస్‌లో భాగంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ శనివారం నియోజకవర్గ కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్‌లో పాటించడంలో భాగంగా స్వయంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చెత్తను ఊడ్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెల 3వ శనివారాన్ని స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ దివాస్‌గా పాటించాలని నిర్ణయించినట్లు ప్రతి ఒక్కరి బాధ్యతగా, ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేసి ప్రతి నెల 3వ శనివారం ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూ స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించాలని పొడిచెత్త, తడిచెత్తను సేకరించి సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌లను ప్రారంభించబోతున్నట్లు ప్రతి ఒక్కరూ దీనిలో భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బ్రహ్మయ్య ఎంపిడిఓ నిర్మలాకుమారి, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, మాజీ జడ్పిటిసి శాలిని, చితంబర దొర, బోయ సత్యనారాయణ, మారుతినాయుడు, మాసుల్ చంద్ర, బిసి నాగేంద్ర, ఆకుల రమణ, శంకర్, చిన్న జలాలపురం సుధాకర్, రాజాబాబు, శంకర్ నారాయణ, పంచాయితీ కార్యదర్శి లీలారాణి, ఈఓఆర్డి వెంకటలక్ష్మి, విఆర్ఓ తాతయ్య, ఇంజినీరింగ్ అసిస్టెట్ జయశ్రీ, సోషల్ వెల్ఫేర్ అధికారి మధుసూదన్, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు



ఎన్ టి ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం రూరల్,జనవరి 18ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ ఇంటి రామారావు ఆశయాలను కొనసాగిస్తామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం అనంత రూరల్ మండలం రాచనపల్లి పంచాయతీ సిండికేట్ నగర్ లోని టీడీపీ పార్టీ కార్యాలయంలో ఎన్ టి ఆర్ వర్ధంతి వేడుకలు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వర్గీయ ఎన్ టి ఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రూరల్ మండలం మాజీ జెడ్పిటిసి మేకల వేణుగోపాల్, సీనియర్ నాయకుడు జింకసత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కథానాయకుడిగా, ప్రజా నాయకుడిగా ఆంధ్రుల ఆరాధ్య దైవంగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సొంతం చేసుకున్నారన్నారు. తెలుగునేలపై ఆత్మగౌరవ నినాదం మారుమోగించిన తెలుగు పౌరుషం స్వర్గీయ ఎన్ టి ఆర్ రే అన్నారు. ప్రజలకు కనీస అవసరలైన కూడు.. గుడ్డ.. నీడ ఉండాలనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన దేశంలో మొదటి నాయకుడు ఎన్ టి ఆర్ నేని ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టిన నాయకుడు ఎన్‌టిఆర్‌రే, ఈ పక్కా ఇళ్ల నిర్మాణం దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రవేశపెట్టిందని ఎన్ టి ఆర్ అని కొనియాడారు. పేదలకు రూపాయికే తెల్ల బియ్యం అందించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందన్నారు. ఇలా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిపోయా రన్నారు. రాయలసీమకు సుభిక్షం చేయాలనే ఉద్దేశ్యంతోనే హంద్రినీవా సుజల స్రవంతి కార్యక్రమం అంకురార్పణ చేసింది కూడా రామారావు అని తెలుగుగంగ ద్వారా చెన్నై పట్టణానికి తాగునీరు కూడా ఇచ్చారు. స్వర్గీయ ఎన్ టి ఆర్ గారికి దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చేవరకు టిడిపి కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిశుభ్ర రాష్ట్రంగా తీర్చిదిద్దడమే సీఎం లక్ష్యం

- అధికారులు టిడిపి నాయకులు

**అనంతపురం రూరల్, జనవరి 18 ప్రభాతవార్త :**



స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా పరిసరాలను పరిశుభ్రం చేయిస్తున్న అధికారులు

దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చి దిద్దాలనే లక్ష్యం లో భాగంగా నెలలో ఒక రోజు స్వచ్ఛత కోసం అంకితం కావాలని రాష్ట్ర ముఖ్య మంత్రి నారాచంద్ర బాబునాయుడు ఆదేశాలు అదేవిదంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు మేరకు అనంత పురం రూరల్ మండలంలో గ్రామ పంచాయతీ లో స్వచ్ఛ ఆంధ్రా స్వచ్ఛ దివాస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం కక్కలపల్లి కాలనీ, పాపంపేట పంచాయతీ లో ఎంపీడీఓ దివాకర్, ఈవో ఆర్ డి వెంకట నాయుడు, కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 కార్యదర్శి హీదయతుల్లా, నారాయణపురం కార్యదర్శి ప్రవీణ్ బాబు లు, ప్రజలతో కలసి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించి పంచాయతీ కార్మికులతో గ్రామంలోని చెత్త మొత్తం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని అత్యంత పరిశుభ్రత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తీర్చదిద్దాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ముందుకు సాగడం జరుగుతుందని, రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలలో నెలలో మూడో శనివారం ఈ కార్యక్రమం నిర్వ హించి గ్రామంలోని చెత్త మొత్తం శుభ్రం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం జరుగుతుందన్నారు. అనంత రూరల్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో కార్యదర్శులు ఈ కార్యక్రమం నిర్వహించి గ్రామాలలోని పరిసరాలను శుభ్రం చేయించారు. అనంతరం పంచాయతీ కార్మికులకు గ్లౌజులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు, నాయకులు, పంచాయతీ కార్యదర్శులు అశోక్ బాబు, మహమ్మద్ రఫీ, శ్రీధర్‌రావు, బాబా ఫక్రుద్దీన్, రవిచంద్ర, గోవిందరాజులు, మల్లికార్జున, హైమావతి, ప్రభావతి, రాజేశ్వరి, ప్రవీణ్ కుమార్, చరణ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 20న జిల్లాలో ఏకసభ్య కమీషన్ చైర్మెన్ పర్యటన

**పామిడి, జనవరి 18 ప్రభాతవార్త**

సుప్రింకోర్టు తీర్పుకు అనుగుణంగా ఎస్సీ వర్గీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమీషన్ చైర్మెన్ రాజీవ్ రంజన్ మిశ్రా ఈనెల 20న ఉమ్మడి అనంతపురం జిల్లాలో పర్యటిస్తున్నట్టు ఎంఆర్‌పిఎస్ మందకృష్ణ వర్గం మండల అధ్యక్షులు లాలెప్ప, నాయకులు ఆదినారాయణ, రమేష్, పక్కీరప్ప, కుళ్ళాయప్ప నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యలయంలో రాజీవ్ రంజన్ మిశ్రా ఎస్సీ వర్గకరణ కోసం ఉమ్మడి అనంతపురం జిల్లా షెడ్యూల్డు కులాలు, ఉప కులాలు, అన్నివర్గాల నుండి వినతులను స్వీకరిస్తారని అందువల్ల ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కలెక్టరేట్‌లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం

- జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ



ప్రతిజ్ఞ చేయిస్తున్న జాయింట్ కలెక్టర్

**అనంతపురం కలెక్టరేట్, జనవరి 18 ప్రభాతవార్త**

అనంతపురం కలెక్టరేట్‌లో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్"లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి నెలా మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టరేట్‌లోని రికార్డు రూములను జాయింట్ కలెక్టర్ శివ్‌నారాయణ్‌శర్మ తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. అధికారులు, ఉద్యోగులందరిచేత స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ ప్రతిజ్ఞను జాయింట్ కలెక్టర్ చేయించారు. మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర, పని చేసే చోట శుభ్రతతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దు కుందామంటూ జాయింట్ కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్‌లో భాగంగా కలెక్టరేట్‌ని శుభ్రం చేస్తున్నామన్నారు. కార్యాలయంలోని ఫైల్స్‌ను, కార్యాలయం ప్రాంతాన్ని పరిశుభ్రంగా వుంచాలని కోరారు. కలెక్టరేట్‌లోని వివిధ సెక్షన్లలో, జిల్లా ట్రెజరీ కార్యాలయం, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డిఎస్‌ఓ కార్యాలయం, తదితర ప్రాంతాల్లో పరిశుభ్రత పాటించాలన్నారు. ఉపయోగించని వాహనాలను డిస్పోస్ చేయాలన్నారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్‌లో భాగంగా కొత్త సంవత్సరం - పరిశుభ్రత ప్రారంభం అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ ఏ.మలోల, డిపిఎం ఆనంద్, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్‌లు యుగేశ్వరిదేవి, వసంత లత, రియాజుద్దీన్, ఏఓ అలెగ్జాండర్, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్దంతి



ఎన్‌టిఆర్‌కు నివాళలు అర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రావణిశ్రీ

**బుక్కరాయసముద్రం జనవరి 18 ప్రభాతవార్త**

సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అని నమ్మిన వ్యక్తి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు 29వ వర్దంతి శనివారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని నీలారెడ్డిపల్లి గ్రామంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల వారికి రైతులకు,మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించిన ఘనుడు ఎన్‌టిఆర్ ముఖ్యంగా కిలో 2 రూపాయల బియ్యం పథకం ప్రవేశపెట్టి పేదల ఆకలిని తీర్చిన వ్యక్తిఅని అన్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల కీన్వనర్ అశోకుమార్, పసుపుల శ్రీరామిరెడ్డి, కేశన్న, ఎస్‌కె వెంకటేస్, ఓబులపతి, దండువారిపల్లి ఆది, డీలర్ జింకాశివా, తోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపిలో నాయకుల మధ్య బహిర్గతమైన అంతర్గతపోరు

- ఎన్టీఆర్ వర్ధంతి వేధికగా మారిన వైనం



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం.

**పామిడి, జనవరి 18 ప్రభాతవార్త**



రూరల్ నాయకులు రాకమునుపే కార్యక్రమం ముగింపు ఏమిటని ప్రశ్నిస్తున్న రాజేష్‌నాయక్.

తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు వర్ధంతి వేధికగా ఆపార్టీ నాయకులు మధ్య అంతర్గతపోరు బహిర్గతమైంది. పట్టణ, రూరల్ ప్రాంతాల నాయకుల మధ్య అంతర్గత పోరు బహిర్గతమవ్వటంతో నియంతల్లా వ్యవహరిస్తున్న కొంతమంది నాయకులు టిడిపిని భ్రష్టు పట్టిస్తున్నారని ఒకప్పుడు కంచుకోటలాంటి పామిడిలో ప్రస్తుతం నాయకుల మధ్య నున్న విభేదాల కారణంగా ఆపార్టీ కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించాయని అక్కడున్న కార్యకర్తలే బహిరంగంగా వాఖ్యానిస్తుండటం గమనార్హం. అంతా తామేనంటూ వ్యవహరిస్తూ రూరల్ ప్రాంతాల నాయకులు రాకమునుపే కార్యక్రమాలను ముగిస్తుండటం ఎంతవరకూ సమంజమని జిల్లా కార్యదర్శి రాజేష్‌నాయక్ ఏపి గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ రమేష్‌నాయక్, ఉత్తర కాలువ సాగునీటి సంఘం చైర్మెన్ వెంకటేష్ ఇతరత్ర నాయకులు ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రశ్నించారు. అంతకుముందు గుత్తి మూర్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ కత్రిమల ప్రభాకర్‌చౌదరి, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల సంజీవ, నల్లబోతుల శ్రీనివాసులు, జయకుమార్, పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డే శివ, మాజీ కన్వీనర్లు కరూరు శివశంకర్, బొమ్మా మోహన్, మైనార్టీ కన్వీనర్ కొట్టం మాలిక్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్‌రఫీ, నాయకులు మహబూబ్‌బాషా, కుమార్, బాలరాజు, శ్రీరాములు, పత్రా శ్రీనివాసులు, సుంకప్ప, తిమ్మప్ప, బోయ శేఖర్, స్టేషన్ సుంకిరెడ్డి, బాబా పక్రుద్దీన్, యువజన విభాగం నాయకులు రవి ఎన్టీఆర్ విగ్రహం, చిత్రపటానికి పూలమాలలతో నివాళులు అర్పించారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ

**అనంతపురం న్యూటౌన్, జనవరి 18 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో జాయింట్ కలెక్టర్ శివ నారాయణశర్మ తన చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోషియేషన్ అధ్యక్షులు కటిక జయరాం ప్రధాన కార్యదర్శి రాజరమేష్, గౌరవాధ్యక్షులు ప్రకాష్ బాబు, లక్ష్మీనారాయణ, హృషికేష్, సునీల్ కుమార్, సాయిప్రియ, నరసింహులు, ఆంజినేయులు, గంగాధర్, నాగరాజు, శ్రీనివాసులు, మనోహార్, నాగప, ఆదిశేషు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అనంతపురము జిల్లా పార్టీ కార్యాలయంలో ఘనంగా

## స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

ఘనంగా నివాళులు అర్పించిన డాక్టర్ పిఎం లక్ష్మీప్రసాద్



ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్ జనవరి 18 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలు పార్టీ కార్యాలయంలో శనివారం ఘనంగా జరిగాయి. కార్యాలయంలో టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పి.ఎం లక్ష్మీప్రసాద్ పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ కథానాయకుడిగా, ప్రజా నాయకుడిగా ఆంధ్రుల ఆరాధ్య దైవంగా తెలుగు ప్రజల గుండెల్లో చెరగని స్థానం సొంతం చేసుకున్నారన్నారు. తెలుగునేలపై ఆత్మగౌరవ నినాదం మారుమోగించిన తెలుగు పౌరుషం స్వర్గీయ ఎన్టీయార్ గారే ప్రజలకు కనీస అవసరలైన కూడు.. గుడ్డ.. నీడ ఉండాలి అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లిన దేశంలోనే మొదటి నాయకుడు ఈయనే ఇచ్చిన మాట ప్రకారం పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టిన నాయకుడు కూడా ఎన్టీయార్ గారే, ఈ పక్కా ఇళ్ల నిర్మాణం దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టింది కూడా ఎన్టీఆర్ అని కొనియాడారు. స్వర్గీయ ఎన్టీయార్ గారికి దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న ఇచ్చేవరకు టిడిపి కృషి చేస్తుందని పేర్కొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం

**నార్పల,జనవరి18 ప్రభాతవార్త:**

నార్పల మండల పరిధిలో గల బి.పప్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారి డాక్టర్ వై. మహేంద్ర నాథ్ ఆధ్వర్యం లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన సిబ్బందికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పరిసరాల పారిశుద్ధం ప్రజా ఆరోగ్యం, పరిశుభ్రత ఆరోగ్య భద్రత, వ్యక్తిగత పరిశుభ్రత. ఈ అంశాలపై వివరంగా చర్చించి, పరిశుభ్రత ఆరోగ్యానికి ముఖ్యమని తెలియ జేశారు. అనంతరం సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించి, పరిశుభ్రత పాటించేందుకు అంకిత భావంతో కృషి చేయాలని ప్రోత్స హించారు. ఈ సందర్భంగా, ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరపాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు శ్రీరాములు, సిబ్బంది, ఆశాకార్యకర్తలు, మహిళా పోలీసు మరియు గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## సోమవారం నుంచి భూముల రిజర్వ్ మొదలు



రైతులతో సమావేశం అయినా మండల రెవెన్యూ అధికారులు

**కూడేరు, జనవరి 18 ప్రభాతవార్త**

స్థానిక మండల పరిధిలోని జయపురం గ్రామంలో సోమవారం నుంచి భూముల రీ సర్వే మొదలవుతున్న సందర్భంగా శనివారం జయపురం గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ప్రతి రోజు నాలుగు సర్వే బృందాలు ఇరవై ఎకరాల చొప్పున రైతులు సమక్షంలో భూముల వారిగా భూములు రీ సర్వే చేస్తారని కావున రైతులందరూ హాజరై వారి భూముల హద్దులను చూపించాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ తహశీల్దారు మహబూబ్‌బాషా, రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, గ్రామ పరిపాలన అధికారులు, మండల సర్వేయర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చారిత్రక యుగ పురుషుడికి ఘన నివాళులు

- కూటమి మండలంలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

**కూడేరు, జనవరి 18 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి వేడుకలు కూడేరు మండల కేంద్రంలో టిడిపి పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కలగళ్ల ఎన్టీఆర్ సర్కిల్‌లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి టిడిపి జెండా ఎగురవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలుగుజాతి ఔనత్యాన్ని దిశాదశల వ్యాప్తి చేసిన ఘనత ఎన్టీఆర్‌ది అన్నారు. సంక్షేమ పథకాలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. మూడు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పలు సంస్కరణలకు బాటలు వేశారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మురళీ, కురుగుంట ప్రసాద్, భాస్కర్ గౌడ్, జయప్రకాష్‌గౌడ్, కమ్మూరు బాషా, బాట వెంకటేష్, అంకె ఎర్రిస్వామి, ఎంఎం హల్లి రాజు, ఎర్రిస్వామి, నారాయణస్వామి, గొల్ల వెంకటేష్, సర్పంచ్ భర్త ఈశ్వరయ్య, బొమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాడిపత్రి ఏఎస్‌పిగా రోహిత్‌కుమార్‌చౌదరి

**తాడిపత్రిటౌన్, జనవరి 18 ప్రభాతవార్త**



తాడిపత్రి ఏఎస్‌పిగా రోహిత్‌కుమార్‌చౌదరి శనివారం బాధ్యతలు స్వీకరించారు. 2022 బ్యాచ్‌కు చెందిన ఆయన రాష్ట్ర గ్రేహౌండ్స్ విభాగంలో అసాల్ట్ కమాండర్‌గా పనిచేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఐదుగురు ఐపిఎస్ అధికారులకు పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా రోహిత్‌కుమార్‌చౌదరి తాడిపత్రి ఏఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించారు. తాడిపత్రిలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పర్యవేక్షిస్తానని ఆయన తెలియచేశారు.

## గుండె పోటు వస్తే.. కాలుకు కట్టుకడుతున్న కూటమి ప్రభుత్వం

- గోరంట్ల మాధవ్ ఎద్దేవా..



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న గోరంట్ల మాధవ్

**అనంతపురం సిటీ, జనవరి 18 ప్రభాతవార్త**

గుండెపోటు వస్తే గుండెపోటుకు చికిత్స ఇవ్వకుండా కాలుకు కట్టుకట్టినట్లు కూటమి నేతలు వ్యవహరిస్తున్నారని, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి గోరంట్ల మాదవ్ ఎద్దేవా చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈసంరదభ్రంగా ఆయన మాట్లాడుతూ.. విశాఖ ఉక్కుకు 11,500 కోట్లు కేటాయించడం వెంటిలేటర్‌పై ఉన్న రోగికి ఆక్సీజన్ అందించడం చందంగా ఉందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ మైన్స్ ఇవ్వకుండా సెయిల్‌లో విలీనం చేయకుండా కేవలం నామమాత్రంగా సాయం అందిస్తూ కపట నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై ప్రధానమంత్రి మోదీని చంద్రబాబునాయుడు కలిసిన దాఖలాలు లేవని విమర్శించారు. సెయిల్‌లో విశాఖ ఉక్కు కర్మాగారాన్ని విలీనం చేయకుండా ప్యాకేజీ తెచ్చుకున్నారని, గతంలో కూడా పోలవరం ప్రత్యేక హోదా విషయంలో సైతం ప్యాకేజీలతోనే చంద్రబాబు లబ్ధిపొందారని విమర్శించారు. సాక్షాత్తుప్రధాన మంత్రి నరేంద్రమోదీనే చంద్రబాబునాయుడు ఎటిఎంగా వాడుకున్నారన్న విషయాన్ని మరిచారా అని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో చంద్రబాబు భాగస్వామ్యం అన్నది మరువవద్దని సూచించారు. విశాఖ ఉ క్కు ప్రైవేటీకరణ కాకుండా చూడాల్సిన బాద్యత చంద్రబాబుపై ఉందని స్పష్టం చేశారు. అన్ని వర్గాలను మోసం చేసిన ఘనత చంద్రబాబుకు మాత్రమే దక్కుతోందని విమర్శించారు. సమావేశంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ కోసం పాటుపడతాం



రోడ్లను శుభ్రం చేస్తున్న దృశ్యం

**అనంతపురం అర్బన్ జనవరి 18 ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు స్వచ్ఛ ఆంధ్రా కోసం పాటుపడతామని అనంతపురం నగరంలోని 20,21వ డివిజన్ లోని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుమేరకు శనివారం అనంతపురం నగరంలోని 20 21 డివిజన్ పరిధిలో స్వచ్ఛ ఆంధ్రా ప్రాముఖ్యత గురించి లక్ష్మీ ప్రసాద్ ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వం లో స్వచ్ఛభారత్ కింద అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి స్వచ్ఛ ఆంధ్ర పేరుతో ప్రతి శనివారం అపరశుభ్రమైన వాతావరణాన్ని శుభ్రంగా ఉంచటానికి నిర్ణయించారన్నారు. ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోటానికి ప్రతి ఒక్కరూ రోజులో కొంత సమయం తప్పక కేటాయించాలని సూచించారు. పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ కోసం పాటు పడతామని వారిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో 20వ డివిజన్ ఇంచార్జ్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, మాజీ కార్పొరేటర్ సరోజమ్మ, 21 డివిజన్ ఇంచార్జ్ చెరుకు తోట పవన్ కుమార్ మరియు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



స్వచ్ఛ ఆంధ్ర నిర్వహిస్తున్న దృశ్యం

**గార్లదిన్నె, జనవరి 18,ప్రభాతవార్త**

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గార్లదిన్నె పంచాయతీ కార్యాలయం పరిధిలో ఎంపిడిఓ యోగనంద రెడ్డి ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యోగనంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరి సర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంలో బాధ్యతగా భావించాలని తెలియ జేశారు. అనంతరం అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మండలఅధికారులు, పంచాయతీకార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి



ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**గార్లదిన్నె జనవరి 18 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 29వ వర్ధంతిని గార్లదిన్నెలో టిడిపి శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి శింగనమల నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మదుగు కేశవరెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన సంస్కరణలో చరిత్రలో మిగిలిపోతాయని పేర్కొన్నారు. అనంతరం వృద్దులకు బ్రెడ్ పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో కూటమినాయకులు, టీడీపీ మండల కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అనంతపురం 10 కె రన్ మరియు 5కె వాక్ మూడో ఎడిషన్ ప్రారంభమవుతుంది.

**అనంతపురం క్లాక్ టవర్, జనవరి 18,ప్రభాతవార్త**

కలెక్టర్ కార్యాలయం నుండి అనంతపురం స్పోర్ట్స్ విలేజ్‌లో ముగుస్తుంది. అనంతపురం జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ డాక్టర్ వినోద్ కుమార్ జు. ।.తి.ళీ., అనంతపురం జిల్లా ఉమ్మడి కలెక్టర్ అదనపు జిల్లా మేజిస్ట్రేట్ శివనారాయణ శర్మ, ।.తి.ళీ., అనంతపురం పోలీస్ సూపరింటెండెంట్ శి. జగదీష్, ।.శి.ళీ., మున్సిపల్ కమీషనర్ తీ. వినుత్న ।.తి.ళీ, అనంతపురం జిల్లా అటవీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీటీ ప్రోగ్రామ్ డైరెక్టర్ మోంచో ఫెర్రర్, ఆర్డీటి మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్, ఆర్డీటి చైర్‌పర్సన్ తిప్పేస్వామి మరియు జువాన్ మాన్యుయెల్ వియెరా (అల్ట్రరన్నర్) ప్రారంభ వేడుకలో భాగంగా పాల్గొంటారు.

04ATP13_04ATP13.qxd 18-01-2025 PM 11:15 Page 1



# సంక్షేమ పథకాల సృష్టికర్త స్వర్గీయ ఎన్టీఆర్

- కదిరిలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు
- రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు : ఎమ్మెల్యే కందికుంట


ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే కందికుంట, కార్యకర్తలు

**కదిరి, జనవరి 18 ప్రభాతవార్త**

సంక్షేమ పథకాల సృష్టికర్త స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలను కదిరి పట్టణంలో శనివారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడి నుంచి భారీ ఎత్తున ర్యాలీతో మదనపల్లి రోడ్డులోని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర యంలో రక్తదాన శిబిరానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. తెలుగుజాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మ హానీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని, జాతి ఉన్నంత కాలం గరి ్వంచ దగ్గ మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. కొన్ని వర్గాలకే పరిమితమైన రాజ్యాధికారిన్ని వెనుకబడిన వర్గాలకు పరిచయం చేసిన వ్యక్తి అన్నారు. ప్రజలకు సేవ చేయడమే రాజకీయం అని నేర్పిన గొప్ప సిద్ధాంతం ఉన్న వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లెజెండరీ బ్లడ్ డొనేషన్ విజయవంతం అవడానికి సహకరించిన, రక్తదానంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కౌన్సిలర్లు, నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మగౌరవం టిడిపి-ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

- ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం - ఘనంగా యుగ పురుషుని వర్ధంతి వేడుకలు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

**శింగనమల, జనవరి 18 ప్రభాతవార్త**

.తెలుగువారి ఆత్మగౌరవం టిడిపి అని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆధ్వర్యంలోభారీ ఎత్తున రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నియోజకవర్గంలోని అన్ని మండ లాల నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి ముందు గా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రక్తదాన శిభిరం వద్దకు చేరుకుని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలతో కలిసి రక్తదాన శిభిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కష్ట జీవుల కన్నీళ్లు అన్నార్థుల ఆకలి నుంచి తెలుగుదేశం పార్టీ పుట్టిందని అన్నారు. పేదలకు ఉపయోగపడే సంక్షేమ పథకాలను నందమూరి తారక రామారావు ప్రవేశ పెట్టారన్నారు. ఎన్టీఆర్ అంటే నటనకు నిర్వచనం, నవరసాలకు అలంకారం అన్నారు. ఎన్టీఆర్ ఒక వర్సిటీ, జాతికి మార్గ దర్శకమని, ఎన్టీఆర్‌లాంటి వారికిమరణం ఉండద ని, ప్రజల గుండెల్లో ఉంటారన్నారు. నటనలో ప్రయోగాలు చేసి నటనా ప్రావీణ్యుడని పార్టీ స్థాపించిన 9 నెలల్లోనే తెలుగు ప్రజలు ఎన్టీఆర్‌ని సీఎం చేశారని గుర్తు చేశారు. ప్రాంతాలు వేరైనా తెలుగువారంతా ఒక్కటేనని ఆయన చాటి చెప్పారన్నా రు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, ఆయకట్టు సంఘం అధ్యక్షులు చెంద్రాయుడు, బోయ సత్యనారాయణ, చితంబర దొర, గోరంట్ల మారుతినాయుడు, మాసుల్ చంద్ర, నార్పల ఆకుల బాబు, ఆలం వెంకట నరసనాయుడు, లాయర్ ఈశ్వర్‌రెడ్డి, అబ్దుల్ జీలాన్, బికెఎస్ ఎంపిపి సునీత, పెద్దిరెడ్డి, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ ఆదినారాయణ, బిసి నాగేంద్ర కాయల రమణ యాదవ్, చిన్న జలాలపురం సుధాకర్, రాజాబాబు, శంకర్‌నారాయణ, అట్టె శ్రీనివాసులు, అట్టె రామాంజినేయులు, బండమీదపల్లి చెన్నయ్య, చెంద్రాయుడు, పెద్దన్న, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నీరు ప్రాణాధారం..ప్రతి నీటి బొట్టును ఒడిసి పడుదాం..!

-అనంతపురం జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

-లత్తవరం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ఇంకుడు గుంతల పరిశీలన


లత్తవరం గ్రామంలో 10 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును పూజలు చేసి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్

**ఉరవకొండ, జనవరి 18 ప్రభాతవార్త**

నీరు మానవ మనుగడకు ప్రాణాధారమని ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి భూగర్భ జలాలను పెంచుకుందా మని జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అన్నారు. శనివారం ఆయన ఉరవకొండ మండల పరిధి లోని లత్తవరం గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. కలెక్టర్ గ్రామానికి చేరుకోగానే మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప, ప్రజలు ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ తొలుత గ్రామంలోని లక్ష్మినరసింహస్వామి కొండ నుండి సచివాలయం వరకు నూతనంగా 10 లక్షల రూపాయల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిమెంటు రోడ్డుకు పూజలుచేసి ప్రారంభించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయంవద్ద రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. సచివాలయం పెండింగ్ పనులు పక్షం రోజుల్లో పూర్తి కావాలని ఆదేశించారు. అధికారులతో కలిసి గ్రామంలోని ఆర్డీటీ తదితరకాలనీల్లో ఇళ్లముందుర ఏర్పాటు చేసుకు న్న ఇంకుడు గుంతలను పరిశీలించి ప్రజలతో మాట్లాడి వాటి ప్రయోజనాలను వివరించారు. అనంతరం గ్రామంలోని చెత్తతో సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. స్థానిక రైతు సేవా కేంద్రం ఆవరణంలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివాస్ కార్యక్ర మంలో పాల్గొన్న కలెక్టర్ అందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతీజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం అందరి బాధ్యతని దీన్ని ఎవరూ విస్మరించరాదన్నారు. గ్రామం శుభ్రం గా ఉంటే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని గుర్తించాలన్నారు. ఇంకు డు గుంతలను ప్రతి ఒక్కరూ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కాగా మాజీసర్పంచ్ బోదపాటి గోవిందప్ప జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, గుంతకల్లు ఆర్డీఓ ఎబివిఎస్‌బి శ్రీనివాస్, జెడ్పీ సీఈఓ ఆర్.రామచంద్రరెడ్డి, డ్వామా పీడీ సలీమ్‌బాషా, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్, బీసీ సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ కుష్బూ కొఠారి, ఐసీడీఎస్ సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి, ఈఓఆర్‌డీ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను కచ్చితంగా ఆహ్వానించండి:** ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు కచ్చితంగా స్థానిక ప్రజాప్రతినిధులు ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్, ఎంపీటీసీలను ఆహ్వానించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్ అధికారులను ఆదేశించారు. లత్తవరం పర్యటనలో స్థానిక ప్రజాప్రతినిధులు కనబడకపోవడంతో వారిని ఆహ్వానించారని అని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటి వరకు కలెక్టర్లు పర్యటించిన గ్రామాల్లో తన పర్యటనకు టూర్ షెడ్యూల్‌ను తయారు చేయాలని ఆర్డీఓ శ్రీనివాసులకు సూచించారు.

# స్వచ్ఛ పుట్టపర్తిని చేయడమే లక్ష్యం - పల్లె సింధూర రెడ్డి


ర్యాలీలో ఎమ్మెల్యేతో పాటు మాజీమంత్రి నాయకులు

**పుట్టపర్తి టౌన్ జనవరి 18 ప్రభాతవార్త**

స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గాన్ని తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యేపల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ముఖ్యమం త్రి చంద్రబాబు పిలుపుమేరకు పుట్టపర్తి మున్సిపాలిటీ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివాస్ పై టిడిపి శ్రేణులు, అధికారులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ఆరోగ్యంగా ఉంటామన్నారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి నెల మూడవ శనివారం ఈ కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గంను పరిశుభ్రంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. అప్పుడే ముఖ్యమంత్రి ఆశయం నెరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ ప్రహల్లాద, సిబ్బంది టీడీపీ పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, మాజీ చైర్మన్లు బెస్త చలపతి, పిసి గంగన్న, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, టిడిపి రాష్ట్ర మైనార్టీ నాయకుడు మహమ్మద్ రఫీ, కోనంకి గంగాధర్ నాయుడు, డి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాయదుర్గం కోటగుమ్మంలో నందమూరికి రక్త తిలకం..


రక్తదానం చేసిన యువకులకు సర్టిఫికేట్లు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కాలవ

**రాయదుర్గం, జనవరి 18 ప్రభాతవార్త:**

ఆరుకోట్ల ఆంధ్రుల అభిమాన నటుడు, నటసార్వభౌముడు, తులుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం రాయదుర్గం పట్టణంలో ఎద్ద ఎత్తున నిర్వహించారు. అత్యవసర సమయాల్లో అనారోగ్యం పాలైన వారికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడడానికి నిర్వహించిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన అభించింది. స్థానిక సీతారామాంజినేయ కాళ్యాణ మండపంలో శనివారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు పిలుపుతో వందల మంది యువత కదిలివచ్చి శిబిరంలో మమేకం కావడం ప్రస్తావనార్హం. కనీసం 500యూనిట్ల రక్తాన్ని సేకరించాలని అక్ష్యం పెట్టుకోగా 730యూనిట్లు సేకరించారు. శనివారం ఉదయం 11 గంటల సమయానికి శిభిరం కిక్కిరిసిపోయింది. దాతల నుండి రక్త సేకరణకు 37 ప్రత్యేక టేబుల్స్ ఏర్పాటు చేశారు. వివిధ మండలాల నుండి కదిలి వచ్చిన రక్తదాతల కోసం కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో అల్పాహారం, భోజన వసతులు కల్పించారు. తోలుత ఎన్టీఆర్ విగ్రహానికి ఆ పార్టీ నాయకులతో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తులుగు జాతికీ నందమూరి తారక రామారావు చేసిన సేవలు త్యాగాలు నేటితరం మరిచిపోదని, నేటికీ జనం గుండెల్లో ఆయన నిండుగా కొలువై ఉన్నారని ప్రస్ఫుటించారు. ఎన్టీఆర్ తులుగుదేశం పార్టీకీ, ఆంధ్రరాష్ట్రానికి చేసిన సేవలను ఆయన కొనియాడారు. మహిళలకు ఆస్థి హక్కు, రూ.2కే కిలో బియ్యం లాంటి ఎన్నో సంస్కరణతలో ఆయన పేదలకు అండగా నిలిచారన్నారు. నిరు పేదల కోసం ఆయన పేరుపై ట్రస్ట్ స్థాపించి ఆపదలో ఉన్నవారికి ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బ్లడ్ బ్యాంక్ ద్వారా ఆపదలో ఉన్నవారికి, ప్రమాదవశాత్తు గాయపడ్డవారికి ఉచితంగా రక్తం అందిస్తున్నామన్నారు. ఈ శిబిరం ద్వారా సేకరిస్తున్న రక్తం ట్రస్ట్ తో పాటు బళ్ళారి ప్రభుత్వ వైద్యశాలకు పంపడం జరుగుతుందన్నారు. సమాజంలో అట్టడుగు వర్గాలు, పేదలను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళాలని ఆయన ఎంతో శ్రమించారన్నారు. ఆయన అనుసరించిన విధానాలను ముఖ్యమంత్రి మరింత ముందుకు తీసుకెళుతున్నారన్నారు. నాయకుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నాయకత్వంలో ఇటీవలే టిడిపి కోటి సభ్యత్వ నమోదు పూర్తి చేయడమైనదన్నారు. ఎన్టీఆర్ పై ఉన్న అభిమానంతో రక్తదాన శిబిరానికి విశేష స్పందన రావడం ఎంతో ఆనందాన్నిస్తోందన్నారు. దాతలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే తనయుడు కాలవ భరత్, ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులు, స్థానిక వైద్య బృందం, టిడిపి నేతలు శిబిరం విజయవంతం కావటానికి కృషి చేశారు. దాతలకు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, మండల పార్టీ అధ్యక్షులు యూ. బలరామి రెడ్డి, యూ. హనుమంత రెడ్డి, లాలెప్ప, గిరిమల్లప్ప, క్లస్టర్ ఇంచార్జీ పారాళ్ళ పురుషోత్తం, కాలవ సన్నన్న, కాదలురు మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం

- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

సబ్సిడీతో 46 మంది రైతులకు వ్యవసాయ పరికరాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాజీమంత్రి


రైతులకు వ్యవసాయ పరికరాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పల్లె రఘునాథ్ రెడ్డి దృశ్యం

**కొత్తచెరువు జనవరి 18 ప్రభాతవార్త**

రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండల పరిధి లో శనివారం తలమర్లలో రైతు నిర్మించిన మినీ గోకులం షెడ్డులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు కలసి ప్రారంభించారు. రైతులకు వ్యవసాయ పరికరాలు పంపిణీ కార్యక్రమంలో ఏర్పాటు చేశారు వీటిలో భాగంగా అక్కడే తలమల్ల గ్రామానికి చెందిన 8 మంది రైతులకు ఇరగంపల్లి గ్రామానికి చెందిన ఏడు మంది రైతులకు, మీర్జాపురం గ్రామానికి చెందిన 6 మంది రైతులకు,కోడప గాని పల్లి గ్రామానికి చెందిన 25 మంది రైతులకు,మరకుంటపల్లి గ్రామానికి చెందిన ఒక్కరికి ఇలా మొత్తం 46 మంది రైతులకు పంట పిచికారి స్ప్రేయర్లు ,టార్పోలిన్లు, గడ్డి కోసే యంత్రాల తదితర వ్యవసాయ పరికరాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఎలాంటి వ్యవసాయ పని ముట్లు రాయితీ పథకాలు అందజేయలేదని గుర్తు చేశారు. ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పుట్టపర్తి నియోజకవర్గం లో 300 మినీ గోకులాలు మంజూరు చేసినట్లు తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా 4500 మినీ గోకులాలు మంజూరు చేసినట్లు చెప్పారు.

వచ్చే ఏప్రిల్ లో రైతులకు పంట పెట్టుబడి సాయం రూ 20 వేలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు కన్వీన వలిపి శ్రీనివాసులు రామకృష్ణ స్టోర్ డీలర్ బాలకృష్ణారెడ్డి గ్రామ అధ్యక్షుడు వెంకటరెడ్డి చెన్నయ్య డిస్ చంద్ర రాయుడు హోటల్ సూరి శ్రీనివాసులు, శివ కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ , ,మీర్జాపురం గోపాల్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, మాధవి కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత అన్నది మన ఇల్లు, వీధి నుంచే ప్రారంభం కావాలి

- అప్పుడే స్వచ్ఛ ఆంధ్ర సాధ్యమవుతుందన్న పరిటాల సునీత
- రామగిరిలో స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్-2025 కార్యక్రమం
- స్వయంగా చీపురు పట్టి వీధుల్లో చెత్త ఊడ్చిన ఎమ్మెల్యే సునీత చెత్త వాహనాన్ని తోసి కార్మికుల్లో ఉత్సాహం నింపిన సునీత


స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్-2025 కార్యక్రమంలోని పలు దృశ్యాలు



**రామగిరి, జనవరి 18 ప్రభాతవార్త**

వ ు ఖ ్య వ ం ు ్ర తి చంద్రబాబునాయుడు లక్ష్యానికి అనుగుణంగా స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌ను చడాలంటే, ముందు మన ఇల్లు, వీధి నుంచే పరిశుభ్రత ప్రారంభం కావాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండల కేంద్రంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్రా-స్వచ్ఛ దివాస్-2025 కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి ఆమె పలు కాలనీల్లో పరిశుభ్రతా పనుల చేపట్టారు. ముందుగా అందరితో పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎన్టీఆర్ సునీత స్వయంగా చీపుర్లు పట్టి రోడ్డు ఊడ్చారు. అనంతరం చెత్త తరలించే వాహనాన్ని ఆమె వీధుల్లో తిప్పారు. రామగిరిలో పారిశుద్ధ్య, సేవలందిస్తున్న మహిళా కార్మికులకు ఆమె చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు మొదటి నుంచి రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాలన్న ఉద్దేశ్యంతో పనిచేస్తున్నారన్నారు. ఇందులో ముఖ్యంగా పరిశుభ్రత విషయంలో కూడా ఏపి ముందుండాలన్నది ఆయన తపన అన్నారు. ఇది కేవలం ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలు, అధికారులు అనుకుంటే సాధ్యం కాదన్నారు. ప్రజలు పరిశుభ్రత విషయంలో సహకరించాలన్నారు. చిన్న మారు మూల పల్లె అయినా, మహా నగరమైనా సరే మన ఇల్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకుంటేనే ఇది సాధ్యమవుతుందన్నారు. ఎక్కబడితే అక్కడ చెత్త వేయడం, ఉమ్మడం, టాయిలెట్స్‌లో నీరు రోడ్డుపై వచ్చేలా చేయడం వంటివే అపరిశుభ్రతకు ప్రాధానమైన కారణాలన్నారు. ఇలాంటి వాటిని నియంత్రిస్తూ, వారంలో ఒక రోజు కచ్చితంగా పరిసరాల శుభ్రత వైపు చూడాలన్నారు. ప్రతి నెల 3వ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్రస్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు.

**టిడిపి కార్యకర్తల కుటుంబాలకు అండగా పరిటాల సునీత :**

రామగిరి మంలంలో ఇటీవల చనిపోయిన టిడిపి కార్యకర్తల కుటుంబంతోపాటు వివిధ జబ్బులతో బాధపడుతున్న కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత అండగా నిలిచారు. వారు ఇళ్లకు నేరుగా వెళ్లి సమర్పించారు. రామగిరి మండలం కేంద్రానికి చెందిన టిడిపి నాయకుడు ఎట్టి పెద్దన్న గత నెలలో మరణించగా, వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సునీత పరామర్శించారు. 10వేలు ఆర్థిక సాయం చేసి, మీ క ఉటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన తలారి తిరుపాలు ఇంటికి కూడా ఎమ్మెల్యే సునీత వెళ్లారు. ఆయనకు 20వేలు ఆర్థిక సహాయం చేయడంతోపాటు పెరాలసిస్‌తో బాధపడుతున్న ఆయన భార్యను పరామర్శించారు. ఆరోగ్యం జాగ్రత్తగా కాపాడుకోవాలని, ఎలాంటి అవసరం ఉన్నా సంప్రదించాలని సూచించారు.

# హిందూపురం వచ్చిన శ్రీ శృంగేరి పీఠాధిపతి

## పూర్ణకుంభంతో స్వాగతం


ఊరేగింపులో పాల్గొన్న స్వామీజీ

**హిందూపురం జనవరి 18 ప్రభాతవార్త**

శ్రీ శృంగేరి శారదా దేవి పీఠం ఉత్తర అధికారి శ్రీ విధుశేఖర భారతి తీర్థ స్వామి శనివారం రాత్రి 10 గంటల సమయంలో హిందూపురం చేరుకున్నారు. అంతకుముందు రాష్ట్ర సరిహద్దు తూముకుంట చెక్ పోస్ట్ వద్ద ఘన స్వాగతం లభించింది. మండలంలోని సంతే బిదనూరు శివాలయంలో స్వామీజీ ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ఆశీర్వాదం ఇచ్చారు. అనంతరం హిందూపురం చేరుకున్న స్వామీజీకి వేదమాత శ్రీ గాయత్రీ దేవి ఆలయం వద్ద పున్న పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ఆదివారం పట్టణంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన అనంతరం స్వామీజీ బళ్లారికి బయలుదేరు వెళ్తారు.

# ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేస్తాం

- ధనార్జనే ధ్యేయంగా కూటమి నేతలు
- విశాఖ స్టీల్ ప్లాంట్‌పై చిత్తశుద్ధి ఉంటే క్యాపిటివ్ మైన్స్ ఇవ్వాలి
- జిల్లా కమిటీ సమావేశంలో అధ్యక్షులు అనంత


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షులు అనంత


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అనంత, పార్టీ నేతలు

**అనంతపురం సిటీ, జనవరి 18 ప్రభాతవార్త**

కూటమి పాలనలోని ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేద్దామని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో శనివారం జిల్లా కార్యవర్గ తొలి సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అనంతతోపాటు సమన్వయ కర్తలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, తలారి రంగయ్య, విశ్వేశ్వర్‌రెడ్డి, వీరాంజినేయులు, మెట్టు గోవిందరెడ్డి, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ, పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రరెడ్డి జిల్లా కమిటీ కార్యవర్గంతోపాటు అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పార్టీ శ్రేణుల సమావేశంలోనూ, అనంతరం విలేకర్ల సమావేశంలోనూ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైసీపీ బలోపేతం దిశగా క్షేత్రస్థాయి నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేసి బలోపేతం చేస్తామన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు మేలు చేకూరిందని, ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఈ ఏడు నెలల కూటమి పాలనలో తీవ్ర ప్రజా వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు చేయలేకపోయారని విమర్శించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని పార్టీ శ్రేణులతో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుతూ కూటమి నేతల హామీలను అమలు చేసేందుకు వైసీపీ ముందుంటుందన్నారు. కూటమి పాలనలో అవినీతి, దౌర్జన్యాలు అధికమయ్యాయని, వాటిపై పోరాటం చేస్తామన్నారు. కూటమి ప్రజా ప్రతినిధులు ధనార్జనకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. రెవెన్యూ, పోలీస్ యంత్రాంగం ఏకపక్షంగా వ్యవహరిస్తునా న్నరని, వారి పై స్థాయి అధికారుల ఆదేశాలను సైతం పట్టించుకోకుండా కూటమి ఎమ్మెల్యేల మాటలకే ప్రాధాన్యత ఇస్తున్నారని విమర్శించారు. ప్రజా స్వామ్య బద్ధంగా కూటమి వైఫల్యాలపై, దౌర్జాన్యాలపై ఎందాకైనా వెళ్తామని హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో పార్టీ కార్యాలయాలను అందుబాటులో ఉంచి ప్రజలు ఏ సమస ్య ఉన్నా పార్టీ దృష్టికి తీసుకొచ్చే దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై కూటమి నేతలది కపట నాటకమని విమర్శించారు. చిత్తశుద్ధి ఉంటే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు క్యాపిటివ్ మైన్స్ కేటాయించాలని పేర్కొన్నారు. అంతేకాకుండా విశాఖ స్టీల్ ప్లాంట్‌ను స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కృషి వల్లే విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,500 కోట్లు మంజూరు అయ్యాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై సమన్వయ కర్తలు, జిల్లా కమిటీ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు అభిప్రాయాలను సమావేశంలో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.